
మిసిమి
చింతనాత్మక సారస్వతం
మాసపత్రిక మే 2011 ₹20
2555 బుద్ధ జయంతి ప్రత్యేక సంచిక



(చిత్రకారుడు : తల్లావఝుల శివాజీ)

# మిసిమి

మాసపత్రిక

**"All that we are is the product of what we have thought"**

*- Dammapada.*

**సంపుటి 22 | మే 2011 | సంచిక 5**



*ప్రధాన సంపాదకుడు*

చెన్నూరు ఆంజనేయ రెడ్డి

*సంపాదకుడు*

అన్నపరెడ్డి బుద్ధఘోషుడు

*సమాలోచక మండలి*

డాక్టర్ జె. లక్ష్మిరెడ్డి

డాక్టర్ అబ్బూరి గోపాలకృష్ణ

డాక్టర్ జయధీర్ తిరుమల రావు

డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి

కుర్రా జితేంద్రబాబు

*సహాయ సంపాదకులు*

కాంౘ్రేగుల నాగేశ్వర రావు

ముంగర జాషువ

*రెసిడెంట్ ఎడిటర్*

వల్లభనేని అశ్వినీకుమార్

*సంస్థాపక సంపాదకులు*

రవీంద్రనాథ్ ఆలపాటి



*Printed & Published by*

Bapanna Alapati

at **Kala Jyothi Process Pvt. Ltd.,**

1-1-60/5, R.T.C. 'X' Roads,

Musheerabad, Hyderabad - 500 020.

Ph. 040-27645536

E-mail : misimi_monthly@yahoo.in

Visit us at : www.misimi-monthly.com

ప్రతి : ₹20 సంవత్సరానికి : ₹200

విదేశాలకు ప్రతి : $ 2.50 సంవత్సరానికి : $ 25

*మీ చందా **మిసిమి** పేర పై చిరునామాకు పంపండి.*

మరిన్ని వివరాలకు 80వ పుట చూడండి.


# ఈ నెల...


త్రిరత్న వందనం ........ 3
– *బొర్రా గోవర్ధన్*

తెలుగునాట బౌద్ధ సంస్కృతి ........ 6
– *సంబటూరు వీరనారాయణ రెడ్డి*

బుద్ధుని జీవితం : ఒక నిశ్శబ్ద విప్లవం ........ 11
– *డి. చంద్రశేఖర్*

సమాధి స్థితి. ........ 15
– *కళ్యాణమిత్ర సత్యనారాయణ గోయంకా*

ఆచార్య నరేంద్రదేవ్–బౌద్ధ ధర్మ దర్శన్ ........ 19
– *సూర్యదేవర సంజీవ్‌దేవ్*

విపశ్యన – మనోవిశ్లేషణ ........ 26
– *అన్నపరెడ్డి బుద్ధఘోషుడు*

వర్ణవ్యవస్థా లేక మరణవ్యవస్థా? ........ 30
– *భదంత ఆనంద కౌసల్యాయన్*

నాలుగు పారాజిక ధర్మాలు ........ 36
– *ఈమని శివనాగిరెడ్డి*

ధర్మచేతన (కవిత) ........ 40
– *తియ్యగూర సీతారామి రెడ్డి*

భగవాన్ బుద్ధ ........ 41
– *మహాత్మాగాంధీ*

బుద్ధుని సేవించి తరించిన దశమాతలు. ........ 42
– *డా. వీపూరి సుదర్శన్*

తెలుగుకవుల బౌద్ధాభిమానం ........ 46
– *డా. యు. దేవపాలన*

విష్ణుకుండినులు – బౌద్ధం. ........ 51
– *డా. రాజేంద్ర అనూరాధ*

బౌద్ధమత పునరుజ్జీవనం–పండిత అయోతీదాస్. ........ 54
– *డా. చల్లపల్లి స్వరూపరాణి*

బౌద్ధంలో వ్యక్తి స్వాతంత్ర్యం ........ 57
– *డా. రాయదుర్గం విజయలక్ష్మి*

సౌందరనందం ........ 62
– *డా. వోలేటి పార్వతీశం*

బుద్ధుని అడుగుజాడలలో... ........ 66
– *భీమవరపు రవిచంద్రా రెడ్డి, దేవళ్ళ శంకర్*

భారతదేశంలో బౌద్ధధర్మ పతనం ........ 73
– *డా. బాబా సాహెబ్ అంబేద్కర్*


*ముఖచిత్రం* : నివాళి, ఫోటో : టి. అనిల్ కుమార్ (రాజన్ స్కూల్ ఆఫ్ ఫోటోగ్రఫీ)

*రెండవ అట్ట / మూడవ అట్ట* } బుద్ధుని చిత్రాలు : తల్లావఝుల శివాజి

*చివరి అట్ట* : అవలోకితేశ్వర (టిబెటన్ చిత్రం)

బౌద్ధ సంప్రదాయంలో బుద్ధ జయంతి మూడు ప్రత్యేకతలను సంతరించుకుంది. సిద్ధార్థుడు వైశాఖ పూర్ణిమనాడే జన్మించాడు. ముప్పది అయిదేండ్ల తర్వాత ఉరువెల (ఇప్పటి గయ)లో నేరంజనానది ప్రక్కన బోధివృక్ష ఛాయలో సంబోధి ప్రాప్తమయింది. ఎనబదిఏండ్లకు అదే దినాన కుసినార (ఇప్పటి ఉత్తరప్రదేశ్) వనంలో మహాపరినిర్వాణం చెందాడు. థేరవాద బౌద్ధం ప్రకారం – బుద్ధుడు 2555 సంవత్సరాల క్రితం నిర్వాణం చెందాడని విశ్వసిస్తారు. మహాయాన సంప్రదాయ ప్రకారం బుద్ధుని పరినిర్వాణం క్రీ.పూ. 483 నాటికి లెక్కించబడింది. భారతదేశంలో ప్రచారంలో వున్న మూడు కాలమాన లెక్కల పద్ధతుల్లో బౌద్ధశకం పురాతనమైనది. మిగిలిన రెండు శాలివాహన, విక్రమనామ శకాలు.

ఈ నెల **మిసిమి** బుద్ధ జయంతి ప్రత్యేకం.

బౌద్ధ సంబంధమైన అనేక విషయాలపై వ్యాసాలు అందిస్తున్నాం. ముఖ్యంగా తెలుగువారి జీవనంతో వేయిసంవత్సరాలపైగా పెనవేసుకుని పోయిన విశ్వాసంగా పేరొందినది బౌద్ధధర్మం. దురదృష్టవశాత్తు అనేక కారణాలవలన (అందులో బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రామాణికంగా చూపినవి కొన్ని ఈ సంచికలోనే ఉన్నవి.) భారతదేశంలో బౌద్ధం క్షీణించి పొరుగుదేశాలకు వలస పోవలసి వచ్చింది. ఇందుకు దోహదం చేసినది – సాంఘికంగా ప్రజలను కుల – వర్ణాలుగా చీల్చిన శక్తులు మాత్రమే. ఈ ప్రమాణాలే ప్రజలను అస్పృశ్యులుగా, అంటరానివారిగా అణచి అవిద్యకు కారణమైనవి.

ఇప్పటికైనా మనం మేల్కొని ఈ అనైతికమైన మాయాజాలం నుంచి బైటపడి కులవిభజనల కుయుక్తులను అధిగమించి సాంఘిక పునర్వికాసం సాధించవలసి వుంది.

తెలుగునాట బౌద్ధధర్మ ప్రాశస్త్యాన్ని, చరిత్రను వీరనారాయణ రెడ్డి వ్యాసంలో విపులంగా వివరించారు.

ఆచార్య నరేంద్రదేవ్ వ్రాసిన 'బౌద్ధధర్మ దర్శన్' బృహద్గ్రంథాన్ని సవివరంగా సమీక్షించిన సంజీవదేవ్, బౌద్ధధర్మ చరిత్రను సంక్షిప్తంగా మన కళ్ళ ముందుంచారు.

'త్రిరత్న వందనం' మన కందించినవారు బొర్రా గోవర్ధన్. వీరి బౌద్ధ సాహిత్యానువాదాలు ఇటీవలనే వెలుగులోకి వస్తున్నాయి. 'ధర్మచేతన' కవిత – తియ్యగూర సీతారామి రెడ్డి ఎంతో ఆర్తితో వ్రాశారు.

బుద్ధఘోషుని 'విపశ్యన–మనోవిశ్లేషణ' ఫ్రాయిడ్ మనోవైజ్ఞానిక సిద్ధాంతాలకు, బౌద్ధములోని ధ్యాన ప్రక్రియలకు వున్న సంబంధాలను, ఇప్పటికీ అనుసరణీయమైన ప్రాధాన్యతను వివరిస్తోంది.

చంద్రశేఖర్, బుద్ధుని జీవితాన్ని నిశ్శబ్ద విప్లవంగా వర్ణించారు. భదంత ఆనంద కౌసల్యాయన్ – భారతదేశంలోని కులవ్యవస్థలను, సాంఘిక దురాచారాలను సహేతుకంగా గర్హించారు.

ఎన్నో వ్యాసాలు – లబ్ధ ప్రతిష్ఠులు వ్రాసినవే – చోటు లేకపోవటమనే ఒకే కారణంతో ప్రచురించలేక పోతున్నాం. వీలుకల్పించుకొని మునుముందు అందించగలమని మనవి చేస్తూ...

**– సంపాదకులు**



# త్రిరత్న వందనం

(బుద్ధ, ధర్మ, సంఘ వందనం)

- బొర్రా గోవర్ధన్

*ఇతి'పి సో భగవా  అరహం సమ్మాసంబుద్ధో విజ్జాచరణ*
*సంపన్నో సుగతో లోకవిదూ అనుత్తరో పురిసదమ్మసారథి*
*సత్థా దేవమనుస్సానం బుద్ధో భగవా'తి*

ఆ..
భగవానుడు
పూజనీయుడు
అరహతుడు
పూర్ణజ్ఞానుడు
శీల సంపన్నుడు
పరినిర్వాణ పథికుడు
సర్వలోక సుజ్ఞానుడు
శిష్యకోటి మార్గదర్శకుడు
దేవ మానవ సద్గురుడు
సమ్యక్ సంబుద్ధుడు
సకల క్లేశ వినాశకుడు
ఆ....
బుద్ధునికి వందనం..!
భగవానునికి వందనం...!

**యే చ బుద్ధా అతీతా చ, యే చ బుద్ధా అనాగతా**
**పచ్చుప్పన్నా చ యే బుద్ధా, అహం వందామి సబ్బదా**

యే సంబుద్ధులు – గతమునుండిరో
యే సంబుద్ధులు – భావి నుందురో
ప్రస్తుతమేసంబుద్ధులుండిరో
సర్వదా వారికిదే వందనం!

**నత్థి మే సరణం అఞ్ఞం బుద్ధో మే సరణం వరం**
**ఏతేన సచ్చవజ్జేన హోతు మే జయమంగళం**

లేదులే వేరే శరణం – బుద్ధుడే ఉత్తమ శరణం
ఈ సత్య వాక్య తేజం  – కలిగించు జయమంగళం!

**ఉత్తమంగేన వందేహం, పాదపంసుం వరుత్తమం**
**బుద్ధే యో ఖలితో దోసో బుద్ధో ఖమతు తం మమం**
**బుద్ధం యావ నిబ్బానపరియంతం సరణం గచ్ఛామి**

సుగతుని సుమపాదధూళికి–చేస్తా శిరసాభి వందనం
తనయెడ చేసిన తప్పులన –దయగల బుద్ధుడు క్షమించును
నా నిర్వాణ పర్యంతం–ఆ బుద్ధుడే నాకు శరణం

**బుద్ధుని పేర్లు - విశేషవివరణ**

*ఇతి'పి సో భగవా  అరహం సమ్మాసంబుద్ధో విజ్జాచరణసంపన్నో సుగతో లోకవిదూ అనుత్తరో పురిసదమ్మసారథి సత్థా దేవమనుస్సానం బుద్ధో భగవా'తి*

**అరహం...**

రాగ ద్వేష రహితుడు
సకల క్లేశ వినాశకుడు
సంసారచక్ర విధ్వంసకుడు
దేవ మానవ పూజనీయుడు
రహస్యవర్తన మెరుగనివాడు
అందుకే.... అరహతుడాభగవానుడు !

**సమ్మాసంబుద్ధో.....**

దీనజనావళి దుఃఖనివారణ
దారులకై వెదుకాడినవాడు
స్వయం శోధన చేసినవాడు
పరిపూర్ణ జ్ఞానం పొందినవాడు
అందుకే....సమ్యక్ సంబుద్ధుడాభగవానుడు!

బొర్రా గోవర్ధన్, ఫోన్ : 9390600157

**విజ్జాచరణ సంపన్నో ....**

ప్రజ్ఞా పథము ప్రబోధించాడు
అష్టాంగమార్గం చూపించాడు
అనవరతం ఆచరించాడు
అవిద్యను అంతం చేశాడు
అందుకే.... విద్యాచరణ సంపన్నుడాభగవానుడు!

**సుగతో.....**

అష్టాంగ పథమున ఆ జినుడు
చూడచక్కని సుందర గమనుడు!
మృదు భాషణుడు ! మధుర బోధకుడు!
పరినిర్వాణ పరమ పథికుడు !
అందుకే... సుగతుడాభగవానుడు!

**లోకవిదూ.....**

యోగ్యత లెరిగి బోధించినవాడు
చిత్తశాంతి కలిగించినవాడు
త్రికాలజ్ఞానం కలిగినవాడు
త్రిలోకాలలో పూజనీయుడు
అందుకే.... లోకవిదుడా భగవానుడు!

**అనుత్తరో పురిసదమ్మసారథీ....**

భిక్షుగణాల సుశిక్షకుడు
శిక్షణలో కదు ఉత్తముదు
దమనీయుల మార్గదర్శి
అందుకే..ఆ భగవానుడు ..
పరమోత్తమ ధర్మసారథి.....!

**సత్థాదేవమనుస్సానం....**

కఠిన చిత్తము కరిగిపోగ
అవరోధాలు అధిగమించగ
దేవమానవ జనగణాలకు
ధ్యానయోగము తెలిపెను
మనోరుగ్మత బాపెను
గురులకే గురు వయ్యెను...
అందుకే... దేవమానవ సద్గురుడాభగవానుడు.!

**బుద్ధో....**

నాల్గు ఆర్య సత్యాలను
జ్ఞానయోగమున తెలుసుకునీ
ఈ సత్యాల పూర్ణ జ్ఞానమే
దుఃఖ నివారణ దారియనీ
తెలిసినవాడు... తెలిపినవాడు
సంబోధిని సాధించిన వాడు
అందుకే... సంబుద్ధుడాభగవానుడు ........!

**భగవాన్....**

చిత్త యోగ సంపన్నుడు
శిష్యపరంపర యశోధరుడు
రాగ ద్వేష మోహాలను
భగ్నం చేసిన జినుడు
పరమ సత్య ప్రబోధకుడు
అనంత కీర్తి ప్రభాకరుడు
సకల జగతి ఉద్ధారకుడు
అవిశ్రాంత ఉద్దీపకుడు
అందుకే.....భగవానుడాభవదీయుడు...!

**ధమ్మవందనం**

**స్వాక్ఖాతో భగవతా ధమ్మో , సందిట్ఠికో,**
**అకాలికో ఏహిపస్సికో,ఓపనయికో,**
**పచ్చత్తంవేదితబ్బో విఞ్ఞూహీ'తి**
**నమో తస్స నియ్యానికస్స ధమ్మస్స**

స్వయంగా...చక్కగా....
భగవానుడు చాటిన ధమ్మం
ఇక్కడే... ఇప్పుడే...
తెలియునట్టిది ....
కాలాతీతమైనది..
వచ్చి చూడదగినది..
ముందుకు నడిపించునది..
విజ్ఞులకు అనుభవైకమైనది...
ఆ ధమ్మానికి...నమామి..
నమో..నమో ..నమామి !

**యే చ ధమ్మా అతీతా చ, యే చ ధమ్మా అనాగతా**
**పచ్చుప్పన్నా చ యే ధమ్మా, అహం వందామి సబ్బదా**

యే ధమ్మం- గతమునుండెనో
యే ధమ్మం భావి నుండునో
ప్రస్తుతమేధమ్మముండెనో
దానికి సర్వదా వందనం

**నత్థి మే సరణం అఞ్ఞం ధమ్మో మే సరణం వరం**
**ఏతేన సచ్చవజ్జేన హోతు మే జయమంగళం**

లేదులే వేరే శరణం - ధమ్మమే ఉత్తమ శరణం
ఈ సత్య వాక్య తేజం-కలిగించు జయమంగళం

**ఉత్తమంగేన వందేహం , ధమ్మం చ తివిధం వరం**
**ధమ్మే యో ఖలితో దోసో ధమ్మో ఖమతు తం మమం**
**ధమ్మం యావ నిబ్బానపరియంతం సరణం గచ్ఛామి**

త్రిరూప ధమ్మమే యోగ్యం - చేస్తా శిరసాభి వందనం
తన యెడ చేసిన తప్పులను - దయతో ధమ్మం క్షమించును
నా నిర్వాణ పర్యంతం - ఆ ధమ్మమే నాకు శరణం

**సంఘ వందనం**

**సుపటిపన్నో భగవతో సావకసంఘో**
**ఉజుపటిపన్నో భగవతో సావకసంఘో**
**ఞాయపటిపన్నో భగవతో సావకసంఘో**
**సామీచిపటిపన్నో భగవతో సావకసంఘో**
**యదిదం చత్తారి పురిసయుగాని అట్ఠపురిసపుగ్గలా**
**ఏస భగవతో సావకసంఘో; ఆహునేయ్యో**
**పాహునేయ్యో, దక్ఖినేయ్యో, అంజలికరణీయో**
**అనుత్తరం పుఞ్ఞక్ఖేత్తం లోకస్సాతి**
**నమో తస్స అట్ఠ అరియపుగ్గల మహాసంఘస్స**

సద్వర్తన సాధకుల - భగవానుని శ్రావక సంఘం
ఋజువర్తన సాధకుల - భగవానుని శ్రావక సంఘం
న్యాయమార్గ పురోగాముల- భగవానుని శ్రావక సంఘం
సన్మార్గ పురోగాముల - భగవానుని శ్రావక సంఘం
నాలుగు జంటలూ - ఎనమండుగురూ
ఉత్తములైన - పురుషులు ఉన్నట్టి
- భగవానుని శ్రావక సంఘం

ఈ శ్రావక సంఘం
సత్కార సముచితం - దక్షిణలకు పాత్రం
అభివాద అర్హం - ఆతిథ్యయోగ్యం
అనుత్తరం ఆ సంఘం - పూజనీయం
సకల జగతికే అది - పుణ్యక్షేత్రం
ఆ...మహా సంఘానికి నమస్సులూ.........
అష్టఆర్యపుద్గల సంఘానికి కైదండలూ.......

**యే చ సంఘా అతీతా చ యే చ సంఘా అనాగతా**
**పచ్చుప్పన్నా చ యే సంఘా అహం వందామి సబ్బదా**

యే సంఘం- గతమునుండెనో
యే సంఘం -భావి నుండునో
ప్రస్తుత మే సంఘముండెనో
దానికి సర్వదా వందనం

**నత్థి మే సరణం అఞ్ఞం సంఘో మే సరణం వరం**
**ఏతేన సచ్చవజ్జేన హోతు మే జయమంగళం**

లేదులే వేరే శరణం - సంఘమే ఉత్తమ శరణం
ఈ సత్య వాక్య తేజం-కలిగించు జయమంగళం

**ఉత్తమంగేన వందేహం సంఘం చ తివిధుత్తమం**
**సంఘే యో ఖలితో దోసో సంఘో ఖమతు తం మమం**
**సంఘం యావ నిబ్బానపరియంతం సరణం గచ్ఛామి**

త్రిరూప సంఘమే యోగ్యం-చేస్తా శిరసాభి వందనం
తన యెడ చేసిన తప్పులను-దయతో సంఘం క్షమించును
నా నిర్వాణ పర్యంతం - ఆ సంఘమే నాకు శరణం

మి



# తెలుగునాట బౌద్ధ సంస్కృతి

- సంబటూరు వీరనారాయణ రెడ్డి

**బు**ద్ధుని జీవితకాలంలోనే బౌద్ధధర్మ దీప్తులు తెలుగు నేలపై ప్రసరించాయి. అస్సక రాజ్యంలోని గోదావరి తీరాన్నుంచి బావరి శిష్యులు రాజగృహంలోనున్న బుద్ధ భగవానుని కలుసుకొని ఆయన బోధనలను విని, బుద్ధ వచనాన్ని ఇక్కడికి తీసుకొచ్చారు.

బుద్ధుని మహాపరినిర్వాణం తరువాత పోతలి (నేటి బోధన్) నుంచి పాలించిన ఒక అస్సకరాజు, అతని కుమారుడు సుజాతలకు మహాకాత్యాయనుడు బౌద్ధ దీక్షనిచ్చినట్లు *విమానవత్తు* వ్యాఖ్యానంలో ఉంది. కానీ వైశాలీలో జరిగిన రెండవ బౌద్ధ సంగీతిలో పొడజూపిన సిద్ధాంతపరమైన వైరుద్ధ్యాల తరువాతనే తెలుగునేలపై బుద్ధధర్మం వ్యాప్తి చెందిందని చెప్పొచ్చు. బౌద్ధ భిక్షువులు వాడవచ్చన్న పదిరకాల వస్తువుల (దశవత్థూని) పై మహాసాంఘికుల అభిప్రాయాన్ని వైశాలీ స్థవిరులు అంగీకరించకపోవటంతో కొందరు మహాసాంఘికులు దక్షిణాదికి తరలివచ్చి బుద్ధధర్మ వ్యాప్తికి కారకులైనారు.

అలా తరలివచ్చిన వారిలో మహాదేవుడనే బౌద్ధాచార్యుడు, కృష్ణాతీరంలోగల ధాన్యకటకం (అమరావతి)లోని చైత్యశాలలో స్థిరపడి చైత్యకమనే మహాసాంఘిక శాఖను స్థాపించటంతో ఆంధ్రదేశంలో బౌద్ధధర్మం వేళ్లూనుకొంది. బౌద్ధ భిక్షువులేకాక, సామాన్యజనంకూడా అధికసంఖ్యలో బౌద్ధాన్ని ఆచరించేందుకు వీలుగా, మహాదేవుడు స్థూపారాధనతోపాటు లోకోత్తరుడైన బుద్ధుని కొనియాడే అచారాలు ఎక్కువగా ప్రచారం గావించాడు.

పర్యవసానంగా కృష్ణాతీరంలో మరిన్ని ఆరామాలు విస్తరించి పూర్వశైల, అపరశైల, ఉత్తరశైల, రాజగిరిక, సిద్ధార్థికులనే చైత్యకవాద ఉపశాఖలు కొద్దిపాటి తేడాలతో మహాసాంఘిక సిద్ధాంతాలను ప్రచారం గావించాయి.

అశోకుని (క్రీ.పూ. 269-228) ఆధ్వర్యంలో పాటలీపుత్రంలో జరిగిన మూడో బౌద్ధ మహాసంగీతి సందర్భంగా ఈ చైత్యక వాద ఉపశాఖలనుంచి హాజరైన భిక్షువులను అంధకులని ప్రఖ్యాత వ్యాఖ్యాత, బౌద్ధాచార్యుడైన బుద్ధఘోషుడు పేర్కొన్నాడు. ఈ అంధకులే *అభిధర్మం*లోని కొన్నిఅంశాలు, బుద్ధుని లోకోత్తరతపై జరిగిన చర్చకు కారకులైనారు. మూడో సంగీతి నిర్వహణా బాధ్యతలను స్వీకరించిన విభాజ్యవాదుల్లో ప్రముఖుడైన మొగ్గలిపుత్త స్థవిరుడు ఈ విషయాలను తోసిపుచ్చినట్లు, *కథావత్తు* వ్యాఖ్యానంలో చెప్పబడింది.

కళింగ యుద్ధం తరువాత బౌద్ధాభిమానిగా మారిన అశోకుడు తన సామ్రాజ్యంలోని వివిధ ప్రాంతాలకేకాక మధ్యధరాతీరం వరకూ భిక్షువులను పంపించి బుద్ధధర్మ వ్యాప్తికి పెద్ద ఎత్తున పూనుకొన్నాడు. యుద్ధంవల్ల దెబ్బతిన్న కళింగలో బౌద్ధధర్మ వ్యాప్తికి అశోకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నట్లు అతని ధౌళి, జౌగడ ధర్మలిపులు తెలియజేస్తున్నాయి. అశోకుడు తన సోదరుడైన తిస్సకుమారుని కోసం కళింగలోని భోజకగిరి వద్ద ఒక విహారాన్ని నిర్మించాడు. ఇలా బౌద్ధానికి చేయూతనిచ్చిన అశోకుని తోడ్పాటుతో ఎన్నో స్థూపాలు, ఆరామాలతో పాటు ఆంధ్రదేశంలోని ధాన్యకటకం, శాలిహుండాల్లోని మహాచైత్యాలు ఆయన కాలంలోనే ఇంకా అభివృద్ధి చేయబడినాయి. దేశంలోనూ, వెలుపలా నలుచెరులా బౌద్ధవ్యాప్తికి తోడ్పాటునందించిన మౌర్యచక్రవర్తి అశోకుని తరువాత, మగధ సామ్రాజ్యం పతనమై పుష్యమిత్ర శుంగుని వశమవటంతో బౌద్ధం నిరాదరణకు గురైంది. బౌద్ధానికి బద్ధవ్యతిరేకి అయిన పుష్యమిత్రుని వైదికమత దురభిమానం అనేకమంది బౌద్ధభిక్షువులను విచక్షణారహితంగా చంపటానికి దోహదం చేయటంతో, మగధనుంచి చాలామంది బౌద్ధ భిక్షువులు ఆసరాకోసం దక్షిణాపథానికి తరలివచ్చారు. వివిధ మతాలను సమాదరిస్తున్న శాతవాహనుల అధీనంలో కొచ్చిన

సంబటూరు వీరనారాయణ రెడ్డి, ఫోన్ : 040-23548655

ఆంధ్రదేశం శాంతియుత జీవనానికి అనువైనప్రదేశంగా గుర్తించిన ఉత్తరాది బౌద్ధభిక్షువులనేకమందికి ఆశ్రయ మిచ్చింది.

క్రీస్తుశకం రెండవ శతాబ్దంలో రాజకీయ సుస్థిరతకూ, పరమతసహనానికీ, ఆర్థిక సుసంపన్నతకు కట్టుబడిన శాతవాహన పాలన, ప్రజల్లో సృజనాత్మకత పెల్లుబకటానికి కూడా దోహదం చేసింది. క్రీస్తుశకం మొదటి, రెండో శతాబ్దాల కాలం తెలుగునేలపై బంగారుశకాన్ని ఆవిష్కరించింది. అంతవరకూ బౌద్ధానికి ఆలవాలమైన మధ్యమదేశాన్ని మించిన ఆసరాను ఆంధ్రదేశం అందించి బౌద్ధ తాత్త్వికతకు పెద్ద పీటను వేసింది. సరిగ్గా ఇదేసమయంలో బౌద్ధధార్మిక ఆలోచనలు కొత్తపుంతలు తొక్కాయి. తరతరాలుగా వస్తున్న థేరవాద బౌద్ధం సామాన్యుల నాకట్టుకోలేకపోయింది. ఈ కొత్త ఆలోచనలు వారిని బుద్ధ ధర్మానికి చేరువయ్యేట్లు చేశాయి. అప్పుడే క్రొత్తగా *ప్రజ్ఞా పారమిత సూత్రాలు, రత్నకూట* సాహిత్యం బుద్ధవచనంగా బౌద్ధారామాల్లో ప్రాచుర్యం పొందాయి. బోధిపక్షీయ ధర్మాల లాంటి బౌద్ధమూల బోధనలను విస్మరించ కుండా శూన్యత, కరుణలకు ప్రాధాన్యత నిస్తూ మరికొన్ని సూత్రాలు ధాన్యకటక పరిధిలోని బౌద్ధారామాల్లో మహాయాన బౌద్ధం ఆవిర్భావానికి దారితీసింది. సంప్రదాయ థేరవాద బౌద్ధంకంటే విశాల దృక్పథంగల ఈ మహాయానం ఒక ఉద్యమంలా భాసిల్లి 'రెండో ధర్మచక్ర ప్రవర్తనం'గా గుర్తింపు పొందింది.



**మహాయానం** : బోధిసత్వయానంగా కూడా పిలువబడిన మహాయానం బౌద్ధంలో పెనుమార్పులను తీసుకొచ్చింది. శూన్యత, బుద్ధుల లోకోత్తరత, పారమితల ఆచరణ, బోధిచిత్తాన్ని సంతరించుకొని అర్హంతల మాదిరిగా కేవలం వ్యక్తిగత నిర్వాణంకంటే, భిన్నంగా బహుజనుల ప్రయోజనం కోసం పాటుపడే బోధిసత్వ భావనలు మహాయాన ప్రత్యేకతలుగా చెప్పుకోవచ్చు. కరుణతో సంసార దుఃఖంనుంచి అందరికీ విముక్తి కలిగించటమే బోధిసత్వులు ప్రధాన విధిగా భావిస్తారు. ఈ కోవలోనే ప్రాచుర్యం పొందిన అవలోకితేశ్వర, మంజుశ్రీ బోధిసత్వులు కరుణ, ప్రజ్ఞలతో ఉపాసకుల హితంకోసం ఆరాధింపబడినారు.

క్రీ.శ. 6వ శతాబ్దిలో వజ్రయానం లేక మంత్రయానమనే మరో బౌద్ధయానం ఆంధ్రదేశంలోనే పుట్టిందని అనేక పండితుల అభిప్రాయం గ్రంథకర్తలెవరో సరిగా తెలియని అనేక తాంత్రిక గ్రంథాలు కూడా ఇక్కడి నుంచే వెలువడినాయి. వీటిలో *గుహ్యసమాజ, వజ్రశిఖర, సర్వతథాగత తత్వసంగ్రహ, మహావైరోచన* ఇంకా *మంజుశ్రీ మూలతంత్రాలు* ముఖ్యమైనవి. బుద్ధుడు కాలచక్ర మూలతంత్రాన్ని ధాన్యకటకంలో బోధించాడని, దీన్నే 'మూడో ధర్మచక్ర ప్రవర్తన'గా పేర్కొంటారని టిబెటన్ సంప్రదాయంలో ఉంది. వజ్రయాన బౌద్ధాచార్యుల్లో శుభకర సింహ, వజ్రబోధి, సిద్ధనాగార్జున (క్రీ.శ 9వ శతాబ్ది) మొదలైన వారు తెలుగునేలపై వజ్రయాన బౌద్ధవ్యాప్తికి కృషి చేశారు.

**బౌద్ధసాహిత్యం:** మహాయాన ఆవిర్భావంతో సంస్కృత బౌద్ధ సాహిత్యం మునుపెన్నడూ లేనంతగా పుట్టు కొచ్చింది. 'మహాయాన' మనే పదం మనకు తొలిసారిగా *అష్టసాహస్రిక ప్రజ్ఞాపారమిత* గ్రంథంలో కనిపిస్తుంది. ఒక కథనం ప్రకారం, ఆచార్య నాగార్జునుడు నాగలోకంనుంచి *శతసాహస్రిక ప్రజ్ఞా పారమిత సూత్రాలను* సేకరించి శూన్యత, కరుణ భావనలను జన బాహుళ్యంలో బాగా ప్రచారం గావించాడు. కొంచెం లోతుగా ఆలోచిస్తే, *ప్రజ్ఞాపారమిత సూత్రాలు* కృష్ణా లోయలోని పూర్వశైల ఆరామాల్లో క్రోడీకరింపబడి వుండవచ్చునని విశదమౌతుంది.

మాధ్యమికవాదాన్ని ప్రతిపాదించిన తత్వవేత్త, ప్రసిద్ధ బౌద్ధాచార్యుడైన నాగార్జునుని *మూలమాధ్యమకారిక,* మధ్యమమార్గసారాన్ని అందించింది. *శూన్యతాసప్తతి, విగ్రహవ్యావర్తిని, వైపుల్య ప్రకరణ* లాంటి బౌద్ధ తాత్విక గ్రంథాలు; గౌతమిపుత్ర శాతకర్ణికి రాసిన సుహృల్లేఖ, రత్నావళి లాంటి లేఖాసాహిత్యం చతుస్తవంలాంటి భక్తివంతమైన స్తుతులను పోలిన గ్రంథాలు, ఆయన ఇతర రచనల్లో ముఖ్యమైనవి. నాగార్జునుని *ప్రజ్ఞాపారమిత సూత్రాలపైగల* ఒకేఒక వ్యాఖ్యానం చైనాలో మాత్రమే అందుబాటులో ఉంది. ఇన్ని రచనలు చేసిన గొప్ప బౌద్ధాచార్యున్ని మహాయాన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=171**